వేణుగోపాలస్వామిగా లక్ష్మీనరసింహుడు

● యాదగిరిగుట్టలో వైభవంగా అధ్యయనోత్సవాలు



యాదగిరిగుట్ట, జనవరి11 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారి ప్రధానాలయంలో ఆళ్వార్ దివ్య ప్రబంధ అధ్యయన మహోత్సవాలు శాస్త్రోక్తంగా కొనసాగుతున్నాయి. వైకుంఠ ఏకాదశి రోజున ప్రారంభమైన అధ్యయనోత్సవాలు శనివారం రెండో రోజుకు చేరాయి. ఇందులో భాగంగా స్వామి వారికి ప్రభాత వేళ తిరుప్పావై మహోత్సవం, నవ కలశాభిషేకం, మూలమంత్ర హోమం జరిపారు. ఉదయం స్వామి వారు వేణుగోపాలస్వామి అలంకరించి పురప్పాట్ సేవలను చేపట్టి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, పండితులు, రుత్విక్కులు ప్రత్యేకంగా పాశురాలను పఠించారు. స్వామివారిని గోవర్ధనగిరిధారిగా అలంకరించి భక్తుల దర్శనభాగ్యం కల్పించారు. ఈ వేడుకల్లో ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, ఈవో భాస్కర్ రావు, ఆలయ ప్రధానార్చకులు నల్లన్‌ధీఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వేంకటాచార్యులు, డీఈవో దోర్బాల భాస్కర్‌శర్మ, ఏఈవోలు, అర్చకులు, పారాయణందారులు, వేద పండితులు పాల్గొన్నారు.

మినీ స్టేడియం కోసం దాతలు ఇచ్చిన భూమిని పోనివ్వను

● ఎమ్మెల్యే మందుల సామేల్

ముగ్గులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు, జనవరి11 : మోత్కూరు మున్సిపాలిటి కేంద్రంలో మినీ స్టేడియం కోసం దాత విరాళంగా ఇచ్చిన భూమిని కొందరు అక్రమార్కులు కాజేయాలని చూస్తున్నారని, ఈ భూమిని సెంటు కూడా పోనివ్వకుండా కాపాడే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సమీపంలో మున్సిపాలిటీ, అఖిల పక్షం మండల కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతిని పురస్కరించుకొని శనివారం ముగ్గుల పోటీలు, కబడ్డీ, వాలీబాల్, షటిల్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. ముగ్గుల పోటీలో 168 మంది మహిళలు పాల్గొనగా ప్రథమ బహుమతి రూ.10వేలు మన్నె సౌభాగ్య, ద్వితీయ బహుమతి రూ.7వేలు నవనీత, తృతీయ బహుమతి రూ.3వేలు బి మౌనిక, 6 ప్రత్యేక బహుమతులు, 50 ప్రోత్సాహక బహుమతులతో పాటు పాల్గొన్న వారందరికీ బహుమతులను ఎమ్మెల్యే సామేల్ చేతుల మీదుగా అందజేశారు. స్టేడియం వేదిక నిర్మాణం కోసం రూ.2లక్షల విరాళం అందించనున్నట్లు మున్సిపల్ కౌన్సిలర్ బి కల్యాణ్ చక్రవర్తి ప్రకటించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం కవిత, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, కమిషనర్ శ్రీకాంత్, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంఈఓ గోపాల్ రెడ్డి, అఖిల పక్ష నాయకులు కొణతం యాకూబ్‌రెడ్డి, బొల్లు యాదగిరి, వెంకట్‌రెడ్డి, పొన్నె బోయిన రమేశ్, డి.సత్యనారాయణ చారి, జి.రామచంద్రు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పీఎస్‌పీఎల్ క్రికెట్ లీగ్ ప్రారంభం

క్రీడాకారులకు జెర్సీలు అందజేస్తున్న నాయకులు

బీబీనగర్, జనవరి 11 : మండలంలోని పడమటి సోమారం గ్రామంలో పీఎస్‌పీఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ 11వ సీజన్ ప్రారంభమైంది. ఉద్యమ నాయకుడు స్వర్గీయ జిట్టా బాలకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అల్వ మోహన్ రెడ్డి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ నెల 14న విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సంధిగారి బస్వయ్య, నాయకులు బొమ్మగోని బస్వయ్య, అల్వ వీరారెడ్డి, ఆలేటి కొండల్, అల్వ రామకృష్ణారెడ్డి, ప్రదీప్ కుమార్, పీఎస్‌పీఎల్ అధ్యక్షుడు అశోక్ చారి, కమిటీ సభ్యులు బలవంత రెడ్డి, జమ్మిగారి జనార్దన్, అల్వ లింగారెడ్డి, బుర్రి బాలచందర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురంలో వాలీబాల్ టోర్నమెంట్

టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న శివరాత్రి విద్యాసాగర్

సంస్థాన్ నారాయణపురం, జనవరి11 : యువకులు చదువుతోపాటు క్రీడల్లో కూడా సత్తా చాటాలని టోర్నమెంట్ స్పాన్సర్ శివరాత్రి విద్యాసాగర్ అన్నారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఎస్ఎన్‌పీఎల్ సీజన్ 2 వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ నెల 11 నుంచి 13 వరకు మునుగోడు నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని, 37 జట్లు పాల్గొంటున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్రి నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షుడు లారీ భిక్షం, తెలంగాణ భిక్షం, నాయకులు గడ్డం మురళీధర్ రెడ్డి, జక్కిడి ధన్వంత్ రెడ్డి, జక్కర్తి పాపయ్య, దోటి జంగయ్య, గడ్డం పెంటయ్య, శ్రీను, రాజు, కిరణ్, సత్తయ్య పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

భువనగిరి కలెక్టరేట్, జనవరి 11 : గ్రామాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీసర్పంచ్ తంగళ్లపల్లి కల్పన, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సోకం రాజశేఖర్ అన్నారు. మండలంలోని వీరవెల్లి గ్రామంలో సోకం మల్లయ్య, సోకం సత్తయ్య జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. అనంతరం ఉచిత రక్తదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కస్తూరి లక్ష్మీనారాయణ, సోకం సాయిప్రసన్న, ల్యాబ్ టెక్నీషియన్ సోకం రంజిత్, గ్రామస్తులు లక్ష్మీ నర్సింహ, సాయిలు, కృష్ణమూర్తి, మహేశ్, శ్రీనివాస్‌చారి, రేగు శ్రీశైలం, కళ్లె మల్లేశ్, రేగు అంజయ్య, కంచి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

18న కొత్తగూడెంలో ఇఫ్టూ విలీన సభ

మద్దిరాల: పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మద్దిరాల, జనవరి 11: ఈ నెల 18వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రెండు ఐఎఫ్‌టీయూ(ఇఫ్టూ) కార్మిక సంఘాల విలీన సభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య కోరారు. శనివారం మండల కేంద్రంలో నాయకులతో కలిసి విలీన సభ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐఎఫ్‌టీయూ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు నాగెల్లి రాంనర్సయ్య, మరికంటి ఉపేందర్, బర్పటి శ్రీను, కళింగం, రమేశ్, ఉపేందర్, భాస్కర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్: మండల కేంద్రంలో ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో విలీన సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇఫ్టూ జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల సైదులు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు బోయిని నాగరాజు, చిత్తలూరి వెంకన్న, రాము, గిలకత్తుల మహేశ్, చిత్తలూరి నాగరాజు, కప్పల మైసయ్య పాల్గొన్నారు.

విలీన సభలను జయప్రదం చేయాలి..

గరిడేపల్లి: త్వరలో జరగనున్న పలు ప్రజా సంఘాల విలీన సభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్‌కుమార్ కోరారు. మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో శనివారం నిర్వహించిన ప్రజా సంఘాల బాధ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 18వ తేదీన కొత్తగూడెం, 19న మహబూబాబాద్, 20న ఖమ్మం, 22న ఆలేరు, 24న మంచిర్యాల, 26న హైదరాబాద్‌లో విలీన సభలు జరగనున్నాయని, ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు పోటు లక్ష్మయ్య, ఉదయగిరి, కామళ్ల నవీన్, వి.నరసింహారావు, కామళ్ల శ్రీను, రవి, రాజేశ్వరి, కనకారావు, మాశెట్టి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లావ్యాప్తంగా ముందస్తు సంక్రాంతి

● వాడవాడలా ముగ్గుల పోటీలు

● ప్రైవేటు పాఠశాలల్లో సంక్రాంతి సంబురాలు

నల్లగొండలోని కాకతీయ కళాశాలలో ...

నల్లగొండలో ముగ్గులు వేస్తున్న చిన్నారులు

రామగిరి, జనవరి 11: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ముందస్తు సంబురాలు కొనసాగుతున్నాయి. పలు ప్రైవేటు విద్యా సంస్థల్లో శనివారం విద్యార్థులు సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. విద్యార్థులు పల్లె ప్రజల, రైతు, హరిదాసు వేషధారణల్లో అలరించారు. భోగి మంటలు, ముగ్గులు వేశారు. పలు స్వచ్ఛంద సంస్థలు వాడవాడలా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించాయి. జిల్లా కేంద్రంలోని డీవీకే రోడ్డులో ఉన్న మాస్టర్ మైండ్ హైస్కూల్లో, కాకతీయ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు.

నల్లగొండలోని శివాజీనగర్‌లో ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

నల్లగొండలోని ప్రైవేటు పాఠశాలలో సంక్రాంతి ఉత్సవాల్లో పాల్గొని సంప్రదాయ దుస్తులతో అలరిస్తున్న చిన్నారులు

భిక్షానాయక్ మృతికి భాస్కర్‌రావు సంతాపం

దామరచర్ల, జనవరి11: మండలంలోని నర్సాపురం గ్రామానికి చెందిన భూక్య భిక్షానాయక్ అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గ్రామానికి వెళ్లి భిక్షానాయక్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మాజీ జడ్పీటీసీ ఆంగోతు లలీతాహతీరాం నాయక్, మాజీ వైస్ ఎంపీపీ కటికం సైదులురెడ్డి, పున్నా నాయక్, సేవానాయక్, కుందూరు శ్యామ్‌సుందర్‌రెడ్డి, హనిమీరెడ్డి ఉన్నారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తులు

చందంపేట(నేరేడుగొమ్ము), జనవరి 11 : నేరేడుగొమ్ము మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో 6,7,8,9,10 తరగతులతో పాటు ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నేనావత్ లాలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 23న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని పేర్కొనారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కేవీకేలో యంగ్ ప్రొఫెషనల్ పోస్టుకు దరఖాస్తులు

త్రిపురారం, జనవరి 11: యంగ్ ప్రొఫెషనల్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేవీకేలో యంగ్ ప్రొఫెషనల్ పోస్టు కోసం వ్యవసాయ డిప్లొమా లేదా వ్యవసాయ డిగ్రీ పట్టా కలిగిన వారు అర్హులని పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన వారు ఈ నెల 15న ఉదయం 10.30 గంటలకు ఇంటర్వ్యూకు రెజ్యూమ్‌తో హాజరు కావాలని సూచించారు.

మాజీ ఎంపీటీసీకి పలువురి పరామర్శ

త్రిపురారం, జనవరి 11: మాజీ ఎంపీటీసీ కూతాట సాంబయ్య భార్య లక్ష్మమ్మ శనివారం మృతి చెందారు. పలువురు నాయకులు వారి ఇంటికి వెళ్లి లక్ష్మమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ముడిమల్ల బుచ్చిరెడ్డి, చిలుముల శ్రీను, పీబీ.రవి, నగిరి శ్రీను, సలికంటి బాలకృష్ణ, శంకర్, సైదిరెడ్డి ఉన్నారు.

సమాచార హక్కు చట్టం జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెంకన్న

రామగిరి, జనవరి 11: సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సిద్ధం వెంకన్నను నియమిస్తూ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకన్నను కమిటీ కార్యవర్గం అభినందించింది.

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి క్రీడలు దోహదం

● ఎమ్మెల్సీ కోటిరెడ్డి

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

తిరుమలగిరి(సాగర్), జనవరి 11: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం క్రీడా మైదానం నుంచే మొదలవుతుందని ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి అన్నారు. మండలంలోని బట్టువెంకన్నబావితండా, సపావత్‌తండాల్లో గణేశ్ యువజన సంఘం ఆధ్వర్యంలో మెరావత్ మునినాయక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెటీ పోటీలను శనివారం ఎమ్మెల్సీ కోటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా యువత మధ్య స్నేహసంబంధాలు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజుయాదవ్, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు బీవీ.రమణరాజు, నాయకులు తేరా రాఘవరెడ్డి, జటావత్ శ్రవణ్‌కుమార్, ప్రకాశ్‌నాయక్, కిశోర్, చల్లా కోటేశ్, గడ్డమీది నాగార్జున, వెంకట్రావు, మేఘా, లాల్‌సింగ్, రవి, రంగా, సంతోశ్, లచ్చిరాం, చందునాయక్, పోటీల నిర్వాహకులు, స్థానికులు పాల్గొన్నారు.

'పరీక్షా పే చర్చ' కార్యక్రమానికి మోడల్ స్కూల్ విద్యార్థిని

అంజలి

గుర్రంపోడ్, జనవరి 11: ప్రధానమంత్రితో ముఖాముఖిగా జరిగే పరీక్షా పే చర్చ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థుల ఎంపిక పోటీకి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థిని పి.అంజలి ఎంపికైంది. ఇందుకోసం ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఎంట్రీ పోటీల్లో రాష్ట్రం నుంచి వేలాది మంది విద్యార్థులు పోటీ పడగా కేవలం ఇద్దరిని మాత్రమే ఎంపిక చేశారు. అందులో అంజలి ఒకరు. ఈ నెల 15న ఢిల్లీలో జరిగే 'పరీక్షా పే చర్చ డిస్కషన్ పోటీలో దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి విద్యార్థులు పోటీ పడనున్నారు. అందులో ఎంపికైన వారు ప్రధాన మంత్రితో ముఖాముఖిలో పాల్గొంటారు. మన రాష్ట్రం నుంచి ఈ పోటీకి అంజలితో పాటు గైడ్ టీచర్ శీతల్‌ను ఢిల్లీకి పంపించడానికి ఎస్ఈఆర్టీ ఏర్పాట్లు చేసింది. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అంజలిని స్కూల్ ప్రిన్సిపాల్ జి.రాగిణి, గైడ్ టీచర్ శీతల్, అధ్యాపక బృందం అభినందించారు.

గూండాయిజమే కాంగ్రెస్ పార్టీ నైజం

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి

నార్కట్‌పల్లి, జనవరి 11: గూండాయిజమే కాంగ్రెస్ పార్టీ నైజమని, యాదాద్రి భువనగిరి జిల్లాలో బీఆర్ఎస్ కార్యాలయంపై దాడితో వారి నైజం మరోసారి రుజువైందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే బీఆర్ఎస్ వారికి అండగా ఉంటూ పోరాటాలు చేస్తున్నదని, దానిని ఓర్వలేకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి దాడులు చేయిస్తున్నదని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి పాలన ప్రారంభమై సంవత్సరమైనా పథకాల అమలులో జాప్యం చేస్తున్నదని, ఈ విషయమై ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడడం సిగ్గుచేటని పేర్కొన్నారు. దాడులకు పాల్పడిన కాంగ్రెస్ గుండాలను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు పునరావృతమైతే బీఆర్ఎస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.

చిత్రియాలలో క్రికెట్ పోటీలు

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న జాల నర్సింహారెడ్డి

చందంపేట, జనవరి 11 : మండలంలోని చిత్రియాల గ్రామంలో జాల అండాలమ్మ–వెంకట్‌రెడ్డి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం పీఏసీఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి, జేపీఆర్ ఇన్‌ఫ్రా ఎండీ జాల తిలక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టోర్నమెంట్‌లో సుమారు 20 జట్లు పాల్గొంటున్నాయని, విన్నర్‌కు రూ.27 వేలు, రన్నరప్‌కు రూ.18 వేలు, మూడో బహుమతిగా రూ.9వేలు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహాన్, మార్కెట్ డైరెక్టర్ రాజు, సీపీఐ మండల కార్యదర్శి ఉప్పునూతల వెంకటయ్య, నాయకులు పాల్గొన్నారు.

నకిలీ జమానత్ పెట్టి కోర్టును మోసం చేసిన ముగ్గురి అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ, జనవరి 11: నిందితుడిని విడిపించేందుకు నకిలీ జమానత్ సమర్పించి కోర్టును మోసం చేసిన ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు తెలిపారు. శనివారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మిర్యాలగూడ పట్టణంలో 2018లో జరిగిన ప్రణయ్ హత్య కేసులో ప్రధాన నిందితుడైన బీహార్ రాష్ట్రానికి చెందిన సుభాశ్‌శర్మను అప్పట్లోనే పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. 8 ఏండ్లుగా జైలులో ఉన్న సుభాశ్‌శర్మ 2024 నవంబర్‌లో హైకోర్టులో బెయిల్ పిటిషన్ వేయగా కోర్టు బెయిల్ మంజూరు చేసింది. హత్య కేసు విచారణ జరుగుతున్న కోర్టులో జమానత్ అందించి బెయిల్ పొందాలని ఉత్తర్వులు జారీ చేశారు. దాంతో నిందితుడి తరపు వారు మధ్యవర్తుల ద్వారా కేతేపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన వంగాల సైదులు, మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామానికి చెందిన చింతచర్ల దేవయ్య, ముక్కాముల మల్లేశ్‌ను సంప్రదించారు. వారు సూర్యాపేటలో నకిలీ జమానత్ ఫారాలు, స్టాంపులు, పాములపాడు గ్రామ పంచాయతీ ఆఫీసు ముద్రలను తయారు చేయించి సంతకాలు ఫోర్జరీ చేసి కోర్టులో జమానత్ పత్రాలు అందించారు. జిల్లా కోర్టు సదరు జమానత్ కాగితాలను వెరిఫికేషన్ కోసం వేములపల్లి, మాడ్గులపల్లి పోలీసులను ఆదేశించింది. పోలీసులు గ్రామపంచాయతీ సెక్రటరీ సైదులును విచారించగా అవి నకిలీ పత్రాలని, తాను జారీ చేయలేదని పోలీసులకు తెలిపాడు. దాంతో ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కేసులో మొదటి నిందితుడు వంగాల సైదులుపై నల్లగొండ జిల్లాలో 21 దొంగతనం కేసులు నమోదై ఉన్నాయని, జైలుకు సైతం వెళ్లివచ్చాడన్నారు. 2022లో నారాయణపురం పోలీస్‌స్టేషన్‌లో ఒక హత్య కేసు విషయంలో కూడా జమానత్ పెట్టగా చౌటుప్పల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైందని, ఆ కేసు కూడా కోర్టు విచారణలో ఉందన్నారు. ఈ విషయపై వీరికి సహకరించిన వారు ఎవరనేది విషయమై వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ముగ్గురు నిందితులను కోర్టుకు రిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. సమావేశంలో రూరల్ సీఐ వీరబాబు, వేములపల్లి ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డె ఓబన్న జయంతి వేడుకలు

ఓబన్న చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

రామన్నపేట, జనవరి 11 : మండల కేంద్రంలో వడ్డె ఓబన్న జయంతి వేడుకలను శనివారం వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆనంతరం స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన సేవలను పలువురు గుర్తు చేశారు. వడ్డెర హక్కుల సాధనకు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు పల్లపు దుర్గయ్య, దండుగుల సమ్మయ్య, గొలుసుల ప్రసాద్, పల్లపు రవి, దండుగుల శివరంజన్, శివరాత్రి సమ్మయ్య, గండికోట రాములు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

సమావేశంలో మాట్లాడుతున్న యువ నాయకుడు సంతోష్‌గౌడ్

ఆలేరు రూరల్, జనవరి11 : క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని యువ నాయకుడు బీమగోని సంతోష్ గౌడ్, విద్యావేత్త గాదె సోమిరెడ్డి అన్నారు. మండలంలోని కొలనుపాకలో శనివారం బీమగోని సంతోష్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ క్రికెట్ టోర్నమెంట్‌ను వారు ప్రారంభించారు. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ.15వేలు, ద్వితీయ బహుమతి రూ.10వేలపాటు షీల్డ్ కూడా అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కొలనుపాక జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం ఆకుల వేణుగోపాల్, పీడీ జోసెఫ్, నాయకులు బైరి రమేశ్, మాసపేట రాజు తదితరులున్నారు.

సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల కమిటీ ఎన్నిక

గ్రామీణ వైద్యుల సంఘం మండల కమిటీ

ఆత్మకూరు(ఎం), జనవరి11 : మండల కేంద్రంలో శనివారం సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల కమిటీ సమావేశం జరిగింది. మండల గౌరవాధ్యక్షుడిగా ఎ.ప్రసాద్, అధ్యక్షుడిగా బీఎల్ నారాయణగౌడ్, ప్రధానకార్యదర్శిగా ఎ.కిరణ్, ప్రచార కార్యదర్శులుగా మల్లేశ్, నరేందర్, సలహాదారునిగా శ్రీనివాస్ తదితరులను ఎన్నుకున్నారు.

విజ్ఞాన యాత్రలో కొరటికల్ విద్యార్థులు

రామప్ప దేవాలయం వద్ద కొరటికల్ పాఠశాల విద్యార్థులు

ఆత్మకూరు(ఎం), జనవరి11 : మండలంలోని కొరటికల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం విజ్ఞాన విహార యాత్రకు బయల్దేరారు. అందులో భాగంగా రామప్పదేవాలయం, మేడారం, లక్నవరం, వేయిస్తంభాల గుడి, భద్రకాళి ఆలయాన్ని సందర్శించినట్లు ప్రధానోపాధ్యాయులు వెంకన్న తెలిపారు.

జినుకుల రామ్ములకు నివాళి

యాదగిరి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, జనవరి 11 : పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకుడు జినుకల యాదగిరి మాతృమూర్తి జినుకల రాములమ్మ (75) అనారోగ్యంతో మృతి చెందింది. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి శనివారం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీలు మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, సార సరస్వతి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశ్, పీఏసీఎస్ చైర్మన్ కందాల భూపాల్‌రెడ్డి, నాయకులు రావుల శేఖర్‌రెడ్డి, గునిగంటి మల్లేశ్‌గౌడ్, కౌన్సిలర్లు గుండు మధు, దేవరాయకుమార్, నాయకులు కర్నాటి అంజమ్మ, వేముల సుమన్, చేరాల నరసింహ, చింతకింది కిరణ్, తంతరపల్లి వెంకటేశ్, శ్రవణ్, ప్రభాకర్ ఉన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

మోత్కూరు, జనవరి11: మండలంలోని దత్తప్పగూడెంలో పోలీసులు పీడీఎస్ బియ్యంను శనివారం పట్టుకున్నారు. ఎస్ఐ డి.నాగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తుర్కపల్లి మండలంలోని బిల్యానాయక్ తండాకు చెందిన గుగులోతు శంకర్ అతడి భార్య పద్మ కలిసి గ్రామంలో పలువురిని అక్రమంగా ప్రభుత్వ సబ్సిడీ బియ్